లక్ష్మీపురం గ్రామంలో ట్యాంకును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

'కౌలు'కు అందని రుణాలు

- పెట్టుబడి సాయమూ అంతంతే - నష్టాల పాలవుతున్న కౌలు రైతులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వ్యవసాయంలో అత్యధిక శాతం ఉన్న కౌలు రైతుల పరిస్థితి రోజు రోజుకూ దయనీయంగా మారుతోంది. సాగు కోసం రుణాలు అందడం లేదు. పెట్టుబడి సాయమూ అంతంత మాత్రంగానే అందుతోంది. వర్షాభావం వల్ల పంటలు పండక అప్పులు తీర్చలేక కౌలు రైతులు నష్టాల పాలవుతున్నారు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 70వేల మందికి పైగా కౌలు రైతులు ఉన్నారు. వారిలో కర్నూలు జిల్లాలో 18,496 మందికి, నంద్యాల జిల్లాలో 22,540 మందికి మొత్తంగా 41,096 మందికి కౌలు రైతు రుణ అర్హత కార్డులను పంపిణీ చేశారు. కౌలు రైతులు ఎకరాకు రూ.వేలు కౌలు చెల్లించి, లక్షల పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాభావం వల్ల పంటలు పండక కౌలు రైతులు అప్పుల పాలయ్యారు. రబీలోనూ వర్షాభావ పరిస్థితులే నెలకొనడంతో పంటల మీద ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ శాఖ కౌలు రైతులను గుర్తిస్తుంది. రెవెన్యూ శాఖ సిసిఆర్‌సి కార్డులను జారీ చేస్తుంది. ఈ రెండు శాఖల సమన్వయంతో సిసిఆర్‌సి కార్డులున్న కౌలు రైతులకు పంట రుణాలు ఇప్పించేలా బ్యాంకర్లను ఒప్పించాల్సి ఉంటుంది. ఆయా శాఖలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో కౌలు రైతులకు పంట రుణాలు అందడం లేదు. కర్నూలు జిల్లా పరిధిలో రూ.127 కోట్లు, నంద్యాల జిల్లాలో రూ.97 కోట్లు వ్యవసాయ రుణాలు ఇప్పించాలని వ్యవసాయ శాఖ లక్ష్యం నిర్దేశించింది. ఖరీఫ్ కాలం ముగిసి పోయింది. రబీ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా పంట రుణాలు అందక కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేవలం 437 మందికి రూ.2.55 కోట్ల రుణాలు మాత్రం ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రూ.4వేల పెట్టుబడి సాయం అందుతుంది అనుకున్న కౌలు రైతుల్లో చాలా మందికి నిరాశే

దక్కింది. పెట్టుబడి సాయం చాలా తక్కువ మందికి అందింది. కర్నూలు జిల్లాలో కౌలు రైతు కార్డులు ఉన్న 18,496 మందిలో 7,306 మందికే పెట్టుబడి సాయం అందింది. నంద్యాల జిల్లాలో కౌలు రైతు కార్డులు ఉన్న 22,540 మందిలో 10,004 మందికే పెట్టుబడి సాయం అందింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 17,310 మందికి పెట్టుబడి సాయం అందగా 23,726 మంది కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందలేదు.

సిసిఆర్‌సి కార్డులకూ మెలిక

కౌలు రైతు రుణ అర్హత గుర్తింపు కార్డు (సిసిఆర్‌సి) కార్డు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన '2019 పంట సాగుదారు హక్కుచట్టం' తెచ్చి మెలిక పెట్టి ప్రభుత్వ సాయం ఏ ఒక్కటీ అందకుండా చేసింది. ఈ చట్టంలో భూయజమాని అంగీకారం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సి(కౌలుకార్డు) ఇవ్వకూడదని తెలిపింది. సిసిఆర్‌సి కార్డు లేకుంటే బ్యాంకు రుణం నుంచి బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసాతో పాటు చివరికి ధాన్యం అమ్ముకునే పరిస్థితి కూడా కౌలు రైతులకు లేకుండాపోయింది.

సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలి

కౌలు రైతు రుణ అర్హత కార్డులకు భూయజమానితో లింక్ పెట్టడం వల్ల కౌలు రైతులు నష్టపోతున్నారు. అప్పుల పాలవుతున్నారు. ఫలితంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రైతు రుణ అర్హత కార్డులను మంజూరు చేయాలి. అర్హత కలిగిన కౌలు రైతులందరికీ పంట రుణాలను ఇప్పించాలి. రైతు భరోసా, పంటల బీమా వంటి అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలి.

- జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

లక్ష్మీపురం గ్రామానికి

తుంగభద్ర ద్వారా మంచినీళ్లివ్వాలి

- గ్రామాన్ని సందర్శించిన సిపిఎం ప్రతినిధి బృందం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో కలుషిత నీరు తాగి వాంతులు విరోచనాలతో బాధపడుతున్న వారిని సిపిఎం బృందం పరామర్శించింది. ప్రజలకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని, గ్రామానికి తుంగభద్రా నుంచి పైపు లైన్ ద్వారా మంచినీళ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించిన జి.రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు నగేష్, గురశేఖర్, కల్లూరు మండల కార్యదర్శి కె. మధు, మండల నాయకులు శ్రీనివాసులు, గోపి, శాఖ కార్యదర్శి ఎ. ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి బి.ఆంజనేయులు పాల్గొన్నారు. జి. రామకృష్ణ ,పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ... కలుషిత నీరు తాగి వాంతులు విరోచనాలతో వందల మంది ప్రభుత్వ హాస్పిటల్‌లో చేరారని అన్నారు. గ్రామంలోని మురుగునీరు, కెవి.సుబ్బారెడ్డి, కాలేజీ మురుగునీరు, కస్తూర్బా హాస్టల్ మురుగునీరు అంతా హంద్రీ నదిలోకి ప్రవహించడం వల్ల నదిలోని మంచినీటి బోర్లలోకి ప్రవేశించి నీరు కలుషితం అవుతుందన్నారు. అనేక సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో వివిధ రకాల ఆందోళనలు చేసినా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం స్పందించకపోవడం వలన మురుగు నీరు తాగి అనేక మంది హాస్పిటల్ పాలు కావలసి వచ్చిందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి లక్ష్మీపురం హంద్రీ నది నుండి ముజఫర్ నగర్ వరకు మురుగు కాలువ నిర్మించాలని, గ్రామానికి తుంగభద్రా నది నుండి మంచినీళ్లు అందించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని నందనవనం చేస్తానని అనేక సందర్భాల్లో చెప్పారని, మురుగు నీళ్లను తాగించడమే నందనవనమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించాలని, మురికి కాలువకు అవసరమైన నిధులను మంజూరు చేయించాలని తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బాధితులకు మెరుగైన వైద్యమందించాలి : గౌరుచరిత

కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో కలుషిత నీరు తాగి 50 మంది పెద్దలు, 20 మంది చిన్న పిల్లలు అస్వస్థకు గురై కర్నూలు సర్వజన ప్రభుత్వాస్పత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్నారు. రెండవ రోజు కూడా డయేరియా బాధితులు ఉండడంతో టిడిపి పాణ్యం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్లి పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న డయేరియా బాధిత చిన్నారులను పరామర్శించారు. చిన్న పిల్లల్ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంభదిత సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డిని, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గౌరు చరిత మాట్లాడుతూ గ్రామానికి తాగు నీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. గ్రామ నాయకులు పుల్లారెడ్డి పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో న్యూ క్యాతలాబ్‌ను ప్రారంభించిన ఆర్థిక మంత్రి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంలో రూ.5.95 కోట్లతో ఏర్పాటు చేసిన న్యూ క్యాథ్‌ల్యాబ్‌ను, న్యూ డయాగ్నోస్టిక్ బ్లాక్‌లో రూ. 3.5 కోట్లతో ఏర్పాటు చేసిన సిటి స్కాన్‌ను, రక్తనిధి కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అందులో భాగంగానే ఆధునిక సాంకేతికత కలిగిన యంత్రాలను పరికరాలను ప్రభుత్వ ఆసుపత్రులకు సమకూర్చామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్‌కొత్త మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామన్నారు. నూతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ డాక్టర్ సృజన, కర్నూలు ఎంపీ డాక్టర్ జి.సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి. కర్నూలు ,పాణ్యం, ఆదోని ఎమ్మెల్యేలు హఫీస్‌ఖాన్ కాటసాని రాంభూపాల్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, నగర మేయర్ బి వై రామయ్య, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆస్పత్రిలో క్యాతలాబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన

పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం

- కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కులమత ప్రాంతీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్నదని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఇందులో భాగంగా ఎఐఎం నాయకుడు మంజూర్ బాషాకి రూ.5లక్షల 50వేలు, జావీద్ ఇక్బాల్‌కు రూ.2లక్షల చెక్కులను అందించారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 3వేలు పైగా వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్న ఘనత వైసిపికి దక్కుతుందన్నారు. కార్పోరేటర్లు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు

వేతన సవరణ చేయాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ ఫారం కన్వీనర్ ఎన్.రామరాజు, చైర్మన్ కె.ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం బిఎస్ఎన్ఎల్ జాయింట్ ఫోరం ఆఫ్ నాన్ ఎక్జిక్యూటివ్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ పిలుపుమేరకు వేతన సవరణ కోసం, 4జి, 5జి ర్వీసుల కోసం, నాన్ ఎగ్జిక్యూటివ్ కొత్త ప్రమోషన్ పాలసీ కోసం మన ఈ 10 బి ఎక్స్చేంజ్ కార్యాలయం దగ్గరలో ఉన్న ఫిష్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాయింట్ ఫోరం ఇచ్చు ఏ పిలుపు కైనా సిద్ధంగా ఉండి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఫోర్‌జి, ఫైవ్‌జి సర్వీసులు ఇచ్చేంతవరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ టిఇ కర్నూలు ఎఐబిడిపిఎ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, ఎఐపి డబ్ల్యూ ఎబిఎస్ఎన్ఎల్ జిల్లా కార్యదర్శి జెవి. రమణ, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డివి.రామిరెడ్డి, గౌరవాధ్యక్షులు జివి.భాస్కర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సర్కిల్ ఆర్గనైజర్ ఎం.రంగయ్య, బిడిపిఎ బిఎస్ఎన్ఎల్ ఎంఎఫ్‌టిఇ యూనియన్ల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మానవహారం చేపడుతున్న నాయకులు

పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పూలే బాటలో

సమాజ మార్పునకు ఉద్యమం : కెవిపిఎస్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని కెవిపిఎస్ కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కర్నూలు నగరంలోని షరీన్ నగర్‌లో పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కెవిపిఎస్ న్యూ సిటీ కమిటీ అధ్యక్షులు యేసురాజు అధ్యక్షతన జరిగిన 133వ పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, న్యూ సిటీ కార్యదర్శి ఎం.భాస్కర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సామాజిక మార్పునకు అనునిత్యం తపించి, తన జీవిత చరమాంకం వరకు పనిచేసిన మహనీయుడు మహాత్మపూలే అని కొనియాడారు. మతమౌఢ్యంతో కుల అసమానతలను పాటిస్తున్న సమాజంలో దళిత బహుజనులకే కాక సమస్త స్త్రీలకు విద్య లేకుండా చేసిన సమాజాన్ని ప్రశ్నించి, సత్యశోధక్ సమాజ్ ద్వారా బాలిక పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించారన్నారు. భూస్వాముల పెట్టుబడిదారుల దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా రైతు పోరాటాల్లోను, బొంబాయి నూలు మిల్లు కార్మికుల పోరాటాలకు అండగా నిలిచారన్నారు. ఆ సామాజిక మార్పు పోరాటాలను గౌరవించే జ్యోతిబాపూలేను మహాత్మునిగా ఈ దేశం గౌరవించిందన్నారు. మహాత్మ పూలే పోరాటాలు మనకు ఆదర్శమని, ఆయన బాటలో సమ సమాజ స్థాపనకు, సమాజ మార్పుకోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ న్యూ సిటీ కమిటీ నాయకులు సరోజమ్మ, శాంతమ్మ, కృష్ణ, మద్దిలేటి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు సివి.వర్మ తోపాటు మరో పదిమంది పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న కర్నూలు ఎమ్మెల్యే హాపీజ్ ఖాన్

ఆరు కుటుంబాలకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని స్వామిరెడ్డి నగర్‌లో నివాసముంటున్న ఆరు కుటుంబాలకు కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ మంగళవారం ఆయన కార్యాలయంలో పేదలకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈ ప్రాంతంలో నిర్వహించినప్పుడు కొంతమంది పేదలు 25 ఏళ్లుగా ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నామని, తమకు ప్రభుత్వం పట్టాలు లేవని మంజూరు చేయాలని వారు తనను కోరారు అన్నారు. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సోమిరెడ్డినగర్‌లోని పేదలకు ఆరు కు టుం బాలకు ఇంటి నివేశ పత్రాలను అందజేశామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న శ్రీశంకరాస్ డైరెక్టర్ హరికిషన్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు

కరాటేలో శ్రీశంకరాస్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 25 ,26 తేదీల్లో తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన 16వ నేషనల్ లెవెల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ లో కర్నూలులోని శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి పి రేవంత్ కుమార్ కథస్ విభాగంలో బంగారు పతకం, కుమితీ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ విభాగంలో మొదటి స్థానం సాధించాడు. బంగారు పతకం, గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న పి రేవంత్ కుమార్‌ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి.హరికిషన్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు విద్యార్థిని అభినందించారు. కళాశాల డైరెక్టర్ హరికిషన్ మాట్లాడుతూ రేవంత్ కుమార్ భవిష్యత్తులో ఇలాంటి పథకాలు ఇంకా ఎన్నో సాధించి కాలేజీకి ,జిల్లాకు,రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ సుమలత, ఫిజికల్ డైరెక్టర్ మద్దయ్య విద్యార్థిని అభినందించారు.

ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డ్రైవర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

ప్రజా రవాణాలో పనిచేసే డ్రైవర్లను ప్రమాద రహిత డ్రైవర్లుగా తీర్చిదిద్దాలని కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు చెప్పారు. మంగళవారం ఆర్‌టిసి జోనల్ కళాశాలలో సేఫ్టీ డ్రైవింగ్ శిక్షకులకు సేఫ్టీ డ్రైవింగులో మెళకువలు, ప్రమాద రహిత డ్రైవింగ్ పై మూడు రోజులు శిక్షణా తరగతులను ప్రారంభించారు. కేంద్ర కార్యాలయ శిక్షకులు మహమ్మద్ హనీఫ్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ప్రాంతీయ అధికారి టేకి.వెంకటరామం అధ్యక్షత వహించారు. కడప ఎగ్జిక్యూటివ్ డైరక్టరు, గిడుగు వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ డైరక్టరు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకొని, క్షేత్ర స్థాయిలో డ్రైవర్లకు శిక్షణ అందించాలని ఉద్బోదించారు. కర్నూలు ప్రాంతీయ అధికారి టేకి. వెంకటరామం మాట్లాడుతూ ఈ సూచనలు డ్రైవర్లకు ఎంతో ఉపయోగపడతాయని, సురక్షిత ప్రయాణానికి మారుపేరైన ఆర్టీసి డ్రైవర్లపై సూచనలు పాటించి, ప్రయాణీకులకు సురక్షిత ప్రయాణాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అపార అనుభవంగల కడప జోన్ సేఫ్టి డ్రైవింగ్ శిక్షకులు మహమ్మద్ హనీఫ్ శిక్షణ ఇచ్చారు. మొదటిరోజు డ్రైవర్లు ప్రయాణికులతో ఎలా మెలగాలి, రెండవ రోజు ప్రమాద రహిత డ్రైవింగ్ పై శిక్షణ, మూడవరోజు ఇంధన పొదుపు పై ప్రయోగాత్మకంగా శికణ ఇస్తారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నజీర్‌అహ్మద్, నంద్యాల ఆర్ఎం శ్రీనివాసులు, కడప, కర్నూలు డిప్యూటీ సిఎంఇ రజియా సుల్తానా, పిఎల్. భాస్కర్, కడప డిప్యూటీ సిపిఎం గజలక్ష్మి, కడప ఎటిఎం కమర్షియల్ హరి, కర్నూలు వన్‌డిపో మేనేజర్ కె.సుధారాణి, టూ డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, ఆదోని డిఎం.రఫీక్, 52 డిపోలలో ఉన్న సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఎఐకెఎస్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డిసెంబర్ 15,16, 17 తేదీలలో కర్నూలులో జరుగుతున్న ఆల్ ఇండియా కిసాన్‌సభ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కార్మికులను కోరారు. మంగళవారం ముజఫర్ నగర్ హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశం కె.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, ఉపాధ్యక్షులు కె.సుధాకరప్ప మాట్లాడుతూ డిసెంబరులో ఆల్ ఇండియా కిసాన్ సభలు మన కర్నూలు నగరంలో జరుగుతున్న సందర్భంగా 15న కార్మికులు, రైతులు కలిసి ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి వెన్నెముక రైతు లేనిదే రాజ్యం లేదని తెలిపారు, కానీ నేటి ప్రభుత్వాలు రైతులను ఏ మాత్రం పట్టించుకోకుండా గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా కరువుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోకుండా ఉన్నాయని తెలిపారు. కరువు సహాయక చర్యలు చేపట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. సమావేశంలో ఎం.మాదన్న, మద్దిలేటి, చిట్టి బాబు, మధు, నారాయణ, శ్రీనివాసులు, జావేద్ పాల్గొన్నారు.

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్‌కు బిఎస్ఎన్ఎల్ మద్దతు

-డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్

కర్నూలు కార్పొరేషన్: దేశవ్యాప్తంగా రైతాంగం కోసం అనేక పోరాటాలు చేసిన అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు, బహిరంగ సభలకు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్-డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలిపింది. మంగళవారం టెలికం నగర్‌లో బిఎస్ఎన్ఎల్-డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.యాకోబు అధ్యక్షతనతన నివాసంలో జరిగిన సమావేశంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి ఉరితాడు లాంటి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు ఢిల్లీలో జరిగిన రైతాంగ పోరాటంలో ఎఐకెఎస్ ముందుండి పోరాడిందన్నారు. ఆ పోరాటం వల్ల భారత దేశంలో వ్యవసాయ రంగం కార్పొరేటు శక్తుల చేతుల్లోకి పోకుండా కాపాడ కలిగిందన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.మహేశ్వరావు మాట్లాడుతూ రైతు సంఘం అఖిలభారత కౌన్సిల్ సమావేశాలకు బహిరంగ సభను మద్దతు తెలుపుతూ పెట్టిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించిందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి పి. మద్దులేటి, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఇ.పుల్లారెడ్డి

మాట్లాడుతున్న బిటి.నాయుడు

ఘనంగా మహాత్మ జ్యోతీరావు పూలే వర్ధంతి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతీరావు పూలే 133వ వర్ధంతిని కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి బిసిసెల్ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బిటి.నాయుడు, రాష్ట్ర బిసిసాధికార కమిటీ కన్వీనర్ వై.నాగేశ్వరరావుయాదవ్, కోడుమూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఆకెపోగు పోగు ప్రభాకర్ హాజరయ్యారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాలులర్పించారు. బిటి.నాయుడు, వై.నాగేశ్వరరావుయాదవ్ ఆకెపోగు ప్రభాకర్ పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. మహాత్మ అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది జాతిపిత మహాత్మగాంధీఅని, అంతకంటే ముందుగానే జ్యోతీరావుపూలే మహాత్మ అనే బిరుదు పొందారని గుర్తుచేశారు. బిసిసెల్ పార్లమెంట్ అధ్యక్షులు సత్రం, రామకృష్ణుడు, పార్టీ బిసి. నాయకులు బి.సంజీవలక్ష్మి, కె.నాగేంద్ర, కె. పరమేష్, జె.తిరుపాల్యాదవ్, కె.మహేష్ గౌడ్, రజక రాంబాబు, నాగరాజు యాదవ్, రాజూయాదవ్, విజయ్ కుమార్, షేక్షావలి, శివశంకరా నాయుడు, అనంద్, నర్సింహులు మొదలగు వారితోపాటు బిసి కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ గూడూరు కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- గూడూరు

అభివాదం తెలుపుతున్న అధ్యక్ష, కార్యదర్శులు

గూడూరు మండల కౌన్సిల్ సమావేశంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడుగా కాంతారావును, ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ అహ్మద్‌ను , గౌరవాధ్యక్షుడుగా వామనమూర్తిని, సహాధ్యక్షులుగా ఆడాం షఫీవుల్లా ట్రెజరర్‌గా శ్రీనివాసులు మిగతా సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజ్ , జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ హాజరయ్యారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్‌గా మార్చడం సరయింది కాదన్నారు. ఉద్యోగులకు ప్రయోజనకరంగా ఉండే ఒపిఎస్‌ను అమలు చేయాలని యుటిఎఫ్ కోరుతుందన్నారు. ఉద్యోగులకు పెండింగులో ఉన్న వారికి రావలసిన అనేక ఆర్థిక బకాయిలు పిఎఫ్, ఎపి జిఎల్ఐసి, ఇఎల్ఎస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా ఎస్ఎం.జయరాజు పరిశీలకులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు మారెప్ప హాజరయ్యారు.

ఓటరు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

నూతన ఓటరు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా బిఎల్ఒలు, సూపర్‌వైజర్, ఎఈఆర్ఒలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ఏడాది అయినందున ఓటర్ల జాబితా తయారీలో బిఎల్ఒలు జాగ్రత్తగా పని చేయాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు కేవలం ఓటు హక్కు మాత్రమే కలిగించడం కాకుండా ఓటరుకు సంబంధించిన ఫొటోగ్రాఫ్, అడ్రస్ తదితర వివరాల్లో పొరపాటు లేకుండా ఉండాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. నూతన ఓటరు ప్రక్రియలో భాగంగా 18, 19 ఏళ్ల వయస్సు ఉన్న వారిని నమోదు చేసేందుకు తగిన చర్యలు తీసుకుని, డిసెంబర్ 9లోపు అన్ని క్లెయిమ్‌లు, అబ్జెక్షన్లను పరిష్కరించాలన్నారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ (ఎన్నికలు) ఇజాజ్ అహ్మద్, ఎంపిడిఒ కార్యాలయ పరిపాలన అధికారి విజయ శేఖర రావు, డిఎల్‌పిఒ పరిపాలన అధికారి వీరభద్రప్ప పాల్గొన్నారు.

మద్దతు ధరపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కోసిగి

సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

చిరుధాన్యాల మద్దతు ధర కొనుగోలుపై మండలంలోని ఆర్లబండ రైతు భరోసా కేంద్రంలో ఎఒ రాజు ఆధ్వర్యంలో పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా అధికారి శైలజ పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలైన కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. జొన్నలు రూ.3,180, కొర్రలు, రాగులు రూ.3,846లకు నాణ్యత పరిమాణాలను బట్టి ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. పంట నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకొని ఉండాలని సూచించారు. ఆర్‌బికెల ద్వారా కొన్న ధాన్యానికి 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బు జమ చేస్తామని తెలిపారు. సంచులు, హమాలీ, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రైతులు ఎవరైనా చిరుధాన్యాలను అమ్మాలనుకుంటే ఆర్‌బికెలను సంప్రదించాలని తెలిపారు. సర్పంచి మల్లికార్జున పాల్గొన్నారు.

టిడిపి గెలుపునకు సమిష్టిగా కృషి చేద్దాం

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ముజీబ్ అహ్మద్‌తో చర్చిస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

ఆదోని నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో టిడిపి అధికారంలో తెచ్చేందుకు సమిష్టిగా కృషి అవసరమని టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ కోరారు. జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్, తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి ముజీబ్ అహ్మద్‌ను మంగళవారం ఆదోనిలోని పెద్ద మసీదు వద్ద ఆయన గృహంలో కృష్ణమ్మ కలిసి రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ పూర్వ వైభవం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. గతంలో పార్టీ కోసం సేవలందించిన వారిని, సీనియర్లను కలిసి వారి సహకారం కోరుతున్నామని తెలిపారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, రాఘవేంద్ర రెడ్డి, ఇందిరా నగర్ వీరేష్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పుల్లేకుండా చూసుకోవాలి : తహశీల్దార్

ప్రజాశక్తి - చిప్పగిరి

ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో ఏమాత్రం తప్పులు దొర్లకుండా చూసుకోవాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ బిఎల్ఒలకు సూచించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని కలెక్టర్ సృజన ఆదేశించిందని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సంబంధిత బిఎల్ఒలు ఏమాత్రం అలసత్వం వహించకుండా ఓటరు జాబితాను రూపొందించాలని చెప్పారు. ఓటరు ప్రక్రియలో ఏదైనా సందేహాలుంటే సచివాలయ అధికారులు, గ్రామ వాలంటీర్ల సహాయం తీసుకుని ఓటరు ఇంటికి వెళ్లి పూర్తి సమాచారం తీసుకోవచ్చని తెలిపారు. విఆర్ఒలు మల్లికార్జున, తిమ్మప్ప పెద్దన్న, ఈరన్న, కిష్టప్ప, రంగన్న, నాయక్, భవ్య పాల్గొన్నారు.

శిక్షణతో రాష్ట్ర జట్టులో స్థానం పట్టు

- ముమ్మరంగా సాగిన మహిళా కబడ్డీ శిక్షణ క్యాంపు

- నేటి నుంచి మహిళా కబడ్డీ రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు

వాళ్లందరూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన గ్రామీణ పేద కుటుంబాల విద్యార్థినులు. కబడ్డీపై మక్కువతో కొందరు, ఆట ద్వారా ఉన్నత ఉద్యోగం సాధించాలని కొందరు.. జాతీయ జట్టుకు ఎంపికై భారత జట్టు తరపున ఆడాలనే కోరికతో మరికొందరు గోనెగండ్లలో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ జట్టు ఎంపిక పోటీల కోసం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్యాంపులో శిక్షణ పొందుతున్నారు. అలాంటి గ్రామీణ కబడ్డీ క్రీడాకారులపై ప్రజాశక్తి నేటి ప్రత్యేక కథనం...

మండల కేంద్రమైన గోనెగండ్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 29, 30, డిసెంబర్ 1వ తేదీన 70వ మహిళా కబడ్డీ పోటీలు కర్నూలు జిల్లా, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి 180 మంది క్రీడాకారిణిలు హాజరుకానున్నారు. సుమారు 50 మంది సిబ్బంది హాజరై పోటీలను నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంటులో అన్ని జిల్లాల నుంచి అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణిలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టుకు ఎంపిక చేయనున్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 20 మందిని ఎంపిక చేసి మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కుబేర నాయుడు, జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ప్రత్యేక శిక్షణా క్యాంపును ఏర్పాటు చేశారు. క్యాంపులో కబడ్డీ శిక్షకులు దేవేంద్ర, ఇస్మాయిల్, శివ ప్రతిరోజు మెలకులు నేర్పుతున్నారు. వీరి శిక్షణతో రాటు తేలి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించడంతోపాటు తద్వారా పోలీసు, రైల్వే శాఖలో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కొంతమంది జాతీయ జట్టుకు ఎంపికై భారత జట్టు తరపున ఆడాలని మరి కొంతమంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

భారత జట్టుకు ఆడటమే లక్ష్యం

- వి.కవిత, హెబ్బటం గ్రామం, హోళగుంద మండలం.

మా నాన్న తాపీ మేస్త్రి. అమ్మ వ్యవసాయ కూలీ. నేను ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాను. కబడ్డీ అంటే నాకు చాలా ఇష్టం. నేను గతంలో అండర్-14, అండర్- 17, అండర్ -19 జూనియర్ నేషనల్‌తో పాటు యూనివర్సిటీకి కూడా ఆడాను. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ జట్టుకు ఎంపికై తద్వారా భారత మహిళా కబడ్డీ జట్టులో ఆడాలన్నదే నా లక్ష్యం.

ఎస్ఐ ఉద్యోగం సాధించడమే ధ్యేయం

- పి.రేవతి, కెవి.సుబ్బారెడ్డి కళాశాల.

నేను కెవి సుబ్బారెడ్డి కళాశాలలో బిపిడి చేస్తున్నాను. కర్నూలు జట్టు తరపున జూనియర్, సీనియర్ నేషనల్, ఎస్జీఎఫ్, అండర్ -19 విభాగంలో ఆడాను. ప్రస్తుతం రాష్ట్ర జట్టులో చోటు సంపాదించి జాతీయ మహిళా జట్టుకు ఆడి ఎస్సై ఉద్యోగం సాధించాలన్నదే నా ధ్యేయం.

ఉన్నత ఉద్యోగం సాధించాలి

- కోతిరాళ్ల నందిని, గోనెగండ్ల.

మా నాన్న కోతి రాళ్ల వీరన్న, అమ్మ ఉమామహేశ్వరి. మాది రైతు కుటుంబం. నేను ఆరేకల్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాను. గతంలో జిల్లా స్థాయి పోటీలలో ఆడడంతో పాటు అండర్-14 విభాగంలో చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి కూడా ఎంపిక అయ్యాను. ప్రస్తుతం ఈ క్యాంపులో కోచ్‌లు నేర్పే మెలకువల ద్వారా రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయస్థాయిలో ఆడడంతో పాటు ఇండియన్ రైల్వేస్ లేదా పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగాన్ని సాధించాలన్నదే నా కోరిక.

నేషనల్ ప్లేయర్ కావాలన్నదే ఆశ

- కీర్తి, కులుమాల, గోనెగండ్ల మండలం.

మా తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబం. నేను ఆరేకల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. నాకు అథ్లెటిక్స్‌తో పాటు కబడ్డీ అంటే చాలా ఇష్టం. ఈ క్యాంపులో కోచ్‌లు ఇచ్చే శిక్షణ ద్వారా రాష్ట్ర జట్టుకు ఎంపికై కబడ్డీలో నేషనల్ ప్లేయర్ కావాలన్నదే నా ఆశ.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - హోళగుంద

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తెలిపారు. మంగళవారం పట్టణంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకే వైసిపి నాయకులు పరిమితమయ్యారని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలని కోరారు.

ఫొటో : ప్రజలతో మాట్లాడుతున్న సుజాతమ్మ

ఎమ్మిగనూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోటెకల్ పంచాయతీ పరిధిలోని బసాపురం గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

కడ్లే గౌరమ్మ రథోత్సవానికి మంత్రి రాక

- ఎంపిపి జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని దేగలపాడు గ్రామంలో గురువారం జరుగు కడ్లే గౌరమ్మ రథోత్సవానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, కర్ణాటక రాష్ట్ర మంత్రి నాగేంద్ర హాజరవుతున్నట్లు ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. కడ్లే గౌరమ్మ పండగను గ్రామంలో రెండురోజులు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గురువారం సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారన్నారు. ఈఏడాది నూతన రథోత్సవాన్ని తయారు చేయించారని, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు కోరారు. మంగళవారం గోనెగండ్ల బస్టాండ్ ఆవరణంలో ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల గోడపత్రికను కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు దండు ఖాజా, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా నాయకులు ప్రకాశం, స్థానిక రైతులతో కలిసి ఆనంద్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు ఈ పాలకులు సున్నం పెడుతున్నారని తెలిపారు. పంట పెట్టుబడి దగ్గర నుంచి పెరిగే క్రమంలో పిచికారీ మందులు, కూలిలు, ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. తీరా పంట చేతికి వచ్చాక, మార్కెట్ సదుపాయం లేక, గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు తోడుగా, పోరాటానికి మద్దతుగా అన్ని సంఘాలూ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం తర్వాత అంతటి పెద్ద ఉద్యమాన్ని ఏడాది పాటు ఢిల్లీ సరిహద్దుల్లో నిర్వహించిన రైతు ఉద్యమ నాయకులంతా కరువు జిల్లాగా ఉన్న కర్నూలుకు 15న రాబోతున్నారని తెలిపారు. 15న రైతు ప్రదర్శన, బహిరంగ సభలు నిర్వహించి, మూడు రోజుల పాటు కరువుపైనా, ప్రాజెక్టులపైనా, రైతుల అన్ని రకాల సమస్యలపైనా సమూల చర్చను నిర్వహిస్తారని చెప్పారు. రైతుకు దన్నుగా నిర్వహించే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రాజెక్టుల నిర్మాణంతో వలసల నివారణ

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని ఇస్వీ, ఎస్.కొండాపురం, సుల్తానాపురం, రాంజల చెరువులను రిజర్వాయర్లుగా మార్చి నీటితో నింపి సాగునీరందిస్తే మండలంలో కరువు, వలసలు నివారించడానికి అవకాశం ఉంటుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, ఆదోని అభివృద్ధి వేదిక కన్వీనర్ హెచ్.ఆదినారాయణ తెలిపారు. మంగళవారం ఆదోని రెవెన్యూ భవన్‌లో 'కరువు, వలసలు-ప్రభుత్వాల వైఖరి'పై రైతు సంఘం మండల అధ్యక్షులు శేఖర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆదోని మండలం నిత్యం కరువుతో అల్లాడుతోందని తెలిపారు. ఈ మండలాన్ని కరువుగా ప్రకటించడంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు విఫలం చెందారని విమర్శించారు. మండలంలో కేవలం నాలుగు గ్రామాల్లో మాత్రమే ఎల్ఎల్‌సి ద్వారా సాగునీరు అందుతోందని తెలిపారు. మిగతా ప్రాంతమంతా మెట్ట ప్రాంతంగా ఉందని, కేవలం వర్షంపై ఆధారపడి వ్యవసాయం కొనసాగించాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. ఈఏడాది సరైన వర్షాలు లేక ఎకరాకు 1-2 కింటాళ్ళు మాత్రమే పత్తి దిగుబడి వచ్చిందని, మిరప రైతులైతే ట్యాంకర్ల ద్వారా పొలాలను తడుపుకొని వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, పాక్షిక కరువు మండలంగా ప్రకటించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పూర్తిస్థాయి కరువు మండలంగా ప్రకటించి ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలకు 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించి రూ.600 వేతనం అందించి, తక్షణమే కరువు సహాయక చర్యలు ప్రారంభించాలని కోరారు. శాశ్వత కరువు నివారణ జరగాలంటే మేలిగనూరు వద్ద తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించి రైతులకు సాగు, తాగునీరు అందించాలని, వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి మండలంలో కొన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో విత్తన దశలో జింకల బెడద తీవ్రంగా ఉందని, జింకల పార్కు ఏర్పాటు చేసి రైతులకు రక్షణ కల్పించాలని తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు ఈరన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మన్న, రైతుకూలీ సంఘం నాయకులు కె.ప్రసాద్, రైతుసంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

సంక్షేమానికి పెద్ద పీట

- వైసిపి ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి

ప్రజాశక్తి - హాలహర్వి

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు. మంగళవారం మండలంలోని చింతకుంట గ్రామ సచివాలయంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. జడ్‌పిటిసి లింగప్ప, మండల కన్వీనర్ భీమప్ప చౌదరి, ఎంపిపి నెట్టికంటమ్మ, వైస్ ఎంపిపి నాగేష్, మండల జెసిఎస్ కన్వీనర్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని చెల్లెల చెలిమల గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి, వైసిపి నాయకులు నారాయణరెడ్డి, నారాయణ, వెంకటరాముడు, చిన్న సుంకన్న, కరివేముల వీరేష్ పాల్గొన్నారు. **ఆస్పరి** మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి'లో భాగంగా మంత్రి గుమ్మనూరు జయరామ్ తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు మహేంద్ర పర్యటించారు. అనంతరం బీసీ హాస్టల్లో జోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు గుమ్మనూరు ఈశ్వర్, మహేంద్రను పూలమాలలు వేసి, శాలువా కప్పి సన్మానించారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, సచివాలయ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచి హరికృష్ణ, సొసైటీ సిఇఒ అశోక్, కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, నాయకులు లక్ష్మన్న, రాజన్న గౌడ్, కౌలుట్ల, రామాంజనేయులు పాల్గొన్నారు. **ఆదోని**లోని 2వ వార్డులో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, జెసిఎస్ కన్వీనర్ ఫయాజ్‌లు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. రామదాసు, తాయన్న, వెంకటేష్, వీరాంజి, తిక్కన్న, వెంకటేష్, ఈశ్వర్ స్వామి, ఒబి.వెంకటేష్, విశ్వ, మల్లి, సుధాకర్, హరికృష్ణ పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని బాపురం సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. వైసిపి యువ నాయకులు గురునాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, సర్పంచి శిల్పారెడ్డి, ఎంపిటిసి సౌభాగ్య ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు బోర్డును ఆవిష్కరించారు. బాపురం, దొమ్మలదిన్నె, విరలదిన్నె గ్రామాల్లో వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ సుబ్బరాజు, వైసిపి నాయకులు అయ్యప్ప రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవా రెడ్డి, రాఘవరెడ్డి, పామిరెడ్డి, కుమార్ గౌడ్, దివాకర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, గిరిస్వామి, ఉమేష్ స్వామి, ఉప సర్పంచి రామాంజనేయులు పాల్గొన్నారు.

చింతకుంట (హాలహర్వి)లో మాట్లాడుతున్న నారాయణ స్వామి

కౌతాళంలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయండి

- ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నేపాల్

ప్రజాశక్తి - మంత్రాలయం

దళితుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే యుద్ధభేరి మహా సభను జయప్రదం జయప్రదం చేయాలని ఎపి ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండుపోగుల నేపాల్ మాదిగ కోరారు. మంగళవారం మండలంలోని చిలుకలడోన గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళితుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈనెల 30న విజయవాడలో యుద్ధభేరి మహాసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు కరపత్రాలు విడుదల చేశామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే దళితుల అభివృద్ధి సాధ్యమన్నారు. జిల్లా అధికార ప్రతినిధి జయన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు నాగేష్, ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీ జయరాజు, టౌన్ అధ్యక్షులు రంగన్న, ఎంఆర్‌పిఎస్ నాయకులు మధు, గిడ్డయ్య, రంగస్వామి, సిరాల దొడ్డి రామాంజినేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేపాల్ మాదిగ

99 శాతం హామీలు నెరవేర్చాం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 99 శాతం నెరవేర్చామని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గోనబావి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులై ఉండి పథకాలు రానివారు ఉంటే పరిష్కరించాలంటూ సచివాలయం ఉద్యోగులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'కు గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఎంపిడిఒ గీతావాణి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, సర్పంచి హలీం, మండల కోఆప్షన్ సభ్యులు వరదరాజ స్వామి, మండల అధ్యక్షులు గురునాథ్ రెడ్డి, మండగిరి శేషిరెడ్డి, రామకోటి రెడ్డి, శ్రీవిద్య స్కూల్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు. **ఆదోని**లోని 14వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ శాంత ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వైస్ ఛైర్మన్ నరసింహులు, మహ్మద్ గౌస్, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, వార్డు ఇన్‌ఛార్జీ రామలింగేశ్వర యాదవ్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, కౌన్సిలర్లు రాజేశ్వర్ రెడ్డి, నాగరాజు, బాలాజీ, చలపతి, నగరూరు చంద్రశేఖర్ రెడ్డి, చిన్న, సన్నీ, బ్రహ్మీ, ఈశ్వర్, వెంకటేష్, కన్న ఈరన్న, ఫయాజ్, తాయన్న, మబ్బుత్తు సామి, సింహం నాగేంద్ర, కామాక్షి, నారాయణ, హాజీ, ట్రాన్స్‌కో అధికారులు నాగభూషణం, సచివాలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్

ప్రజాశక్తి - దేవనకొండ

బాధిత కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. దేవనకొండ ఎస్సీ కాలనీలో రామాంజనేయులు గుడిసె సోమవారం విద్యుదాఘాతానికి గురై అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్‌తో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల పథకాలను అందించేలా కృషి చేస్తామన్నారు. హౌసింగ్ శాఖ నుంచి ఇంటి నిర్మాణం కోసం ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తహశీల్దార్ వెంకటేష్ నాయక్, విఆర్ఒ జాకీర్ హుస్సేన్, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు ఈదుల దేవరబండ ప్రభాకర్ నాయుడు, మద్దిలేటి, నరసప్ప పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త

- ఎమ్మెల్సీ మధుసూదన్, వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్సీ మధుసూదన్, వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని సమాజానికి చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మన్సూర్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, గోనెగండ్ల మండలం నాయకులు డాక్టర్ శివ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కోట్ల క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు బనవాసి ఆదినారాయణరెడ్డి, కదిరి కోట ఆదెన్నలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, బనవాసి శ్రీకాంత్ రెడ్డి, బెస్త హనుమంతు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, బోయ శ్రీనివాసులు, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు మేటి వలీ బాష పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదోని : అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సామాజిక విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప, మండల అధ్యక్షులు ఎం.తాహేర్ వలీ కొనియాడారు. ఆదోనిలోని జనసేన కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. వారు మాట్లాడుతూ... పూలే ఆశయ సాధన కోసం జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. జనసేన నాయకులు పులి రాజు, వెంకట రాముడు, శ్యామ్, రాకేష్, ప్రకాష్, శ్రీనివాసులు, ఎల్లప్ప, అజయ్, సిద్ధ, వీరేష్, వలీ, ఖాదర్, అంజి పాల్గొన్నారు. **ఆదోని(రూరల్)** ఆదోని పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.బసవరాజు స్వామి, సాకిరే మల్లేశ్వర, రసాలే గోవిందరావు, సాయినాథ్, విరుపాక్షి స్వామి, శంకరయ్య స్వామి, వెంకటేష్, గురుదేవ్ స్వామి, కిరణ్ స్వామి, నగేష్, రామన్న యాదవ్, మద్దిలేటి, షేక్షావలీ, గుడికల్ కుమార్ స్వామి, రాముడు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గాదె రోశన్న పాల్గొన్నారు. **హోళగుంద**లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సిహెచ్.నాగరాజు, దళిత సమైక్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. సమాజ సేవకుడు ఈరన్న, బుడగ జంగాల నాయకులు రామాంజనేయులు, రామదాసు, దళిత నాయకులు దేవేంద్ర, గోవిందు, ఈరన్న, రంగన్న, శివ, బి.రామయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONBLE IND ADDL DIST JUDGE KURNOOL AT ADONI
A.S No. 02/2020
Between:
R.N.S Abdul Salaam ...Appellant
AND
H.R Ramalinga Reddy and others ...Respondents
NOTICE
To:
K Ravi Kumar S/o K Hampanna, Hindu. Aged about 45 years, Merchant, R/o, Adoni town, Kurnool Dist. (Respondent No.8)
Whereas the above named appellant is filed above suit against you. This Hon'ble Court was pleased permit the appellant to serve summons to you by way of paper publication. Therefore you are hereby directed to appear before this Hon'ble Court on 26/12/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections, failing which the matter will be decided in your absence.
LK Jeevan Singh,
B.E..LL.B
Advocate for Appellant

IN THE COURT OF THE HONBLE LIND ADDL DIST JUDGE KURNOOL AT ADONI
A.S No. 35 2022
Between:
T Srinivasulu ...Appellant
AND
T Satyanarayana and others ...Respondents
NOTICE
To:
1. T Ashok Kumar S/o Late Narasimhulu. Hindu, Aged about 46 years, R/o H.No: 1-661, Jeerangi Gadda Street, Bharpet, Adoni town and mandal, Kurnool Dist. (Respondent No.2)
2. T Kishore Kumar S/o Late Narasimhulu, Hindu, Aged about 44 years, R/o H.No: 1-661, Jeerangi Gadda Street, Bharpet, Adoni town and mandal, Kurnool Dist. (Respondent No.3)
3. Kanchana D/o Late Narasimhulu, Hindu, Aged about 46 years, R/o 11.No: 1- 661, Jeerangi Gadda Street, Bharpet. Adoni town and mandal, Kurnool Dist. (Respondent No.6)
4. Lakshmi D/o Liate Narasimhulu, Hindu. Aged about 40 years, R/o H.No: 1-661, Jeerangi Gadda Street. Bharpet. Adoni town and mandal, Kurnool Dist. (Respondent No.7)
Whereas the above named appellant is filed above suit against you no.1 to 4. This Hon'ble Court was pleased permit the appellant to serve summons to you no. 1 to 4 by way of paper publication. Therefore you no. 1 to 4 are hereby directed to appear before this Hon'ble Court on 18/12/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections, failing which the matter will be decided in your absence.
LK Jeevan Singh,
B.E..LL.B
Advocate for Appellant

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

'కౌలు'కు అందని రుణాలు

- పెట్టుబడి సాయమూ అంతంతే - నష్టాల పాలవుతున్న కౌలు రైతులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వ్యవసాయంలో అత్యధిక శాతం ఉన్న కౌలు రైతుల పరిస్థితి రోజు రోజుకూ దయనీయంగా మారుతోంది. సాగు కోసం రుణాలు అందడం లేదు. పెట్టుబడి సాయమూ అంతంత మాత్రంగానే అందుతోంది. వర్షాభావం వల్ల పంటలు పండక అప్పులు తీర్చలేక కౌలు రైతులు నష్టాల పాలవుతున్నారు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 70వేల మందికి పైగా కౌలు రైతులు ఉన్నారు. వారిలో కర్నూలు జిల్లాలో 18,496 మందికి, నంద్యాల జిల్లాలో 22,540 మందికి మొత్తంగా 41,096 మందికి కౌలు రైతు రుణ అర్హత కార్డులను పంపిణీ చేశారు. కౌలు రైతులు ఎకరాకు రూ.వేలు కౌలు చెల్లించి, లక్షల పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాభావం వల్ల పంటలు పండక కౌలు రైతులు అప్పుల పాలయ్యారు. రబీలోనూ వర్షాభావ పరిస్థితులే నెలకొనడంతో పంటల మీద ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ శాఖ కౌలు రైతులను గుర్తిస్తుంది. రెవెన్యూ శాఖ సిసిఆర్‌సి కార్డులను జారీ చేస్తుంది. ఈ రెండు శాఖల సమన్వయంతో సిసిఆర్‌సి కార్డులున్న కౌలు రైతులకు పంట రుణాలు ఇప్పించేలా బ్యాంకర్లను ఒప్పించాల్సి ఉంటుంది. ఆయా శాఖలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో కౌలు రైతులకు పంట రుణాలు అందడం లేదు. కర్నూలు జిల్లా పరిధిలో రూ.127 కోట్లు, నంద్యాల జిల్లాలో రూ.97 కోట్లు వ్యవసాయ రుణాలు ఇప్పించాలని వ్యవసాయ శాఖ లక్ష్యం నిర్దేశించింది. ఖరీఫ్ కాలం ముగిసి పోయింది. రబీ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా పంట రుణాలు అందక కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేవలం 437 మందికి రూ.2.55 కోట్ల రుణాలు మాత్రం ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రూ.4వేల పెట్టుబడి సాయం అందుతుంది అనుకున్న కౌలు రైతుల్లో చాలా మందికి నిరాశే దక్కింది. పెట్టుబడి సాయం చాలా తక్కువ మందికి అందింది. కర్నూలు జిల్లాలో కౌలు రైతు కార్డులు ఉన్న 18,496 మందిలో 7,306 మందికే పెట్టుబడి సాయం అందింది. నంద్యాల జిల్లాలో

కౌలు రైతు కార్డులు ఉన్న 22,540 మందిలో 10,004 మందికే పెట్టుబడి సాయం అందింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 17,310 మందికి పెట్టుబడి సాయం అందగా 23,726 మంది కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందలేదు.

సిసిఆర్‌సి కార్డులకూ మెలిక

కౌలు రైతు రుణ అర్హత గుర్తింపు కార్డు (సిసిఆర్‌సి) కార్డు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన '2019 పంట సాగుదారు హక్కుచట్టం' తెచ్చి మెలిక పెట్టి ప్రభుత్వ సాయం ఏ ఒక్కటీ అందకుండా చేసింది. ఈ చట్టంలో భూయజమాని అంగీకారం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సి(కౌలుకార్డు) ఇవ్వకూడదని తెలిపింది. సిసిఆర్‌సి కార్డు లేకుంటే బ్యాంకు రుణం నుంచి బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసాతో పాటు చివరికి ధాన్యం అమ్ముకునే పరిస్థితి కూడా కౌలు రైతులకు లేకుండాపోయింది.

సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 30న అవుకు మండలంలో పరటిస్తున్న సందర్భంగా పటిష్ట బందోబస్తుకు అన్ని చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి ఆదేశించారు. అవుకు మండలం రామవరం గ్రామ సమీపాన ఉన్న టన్నెల్‌ను జాతికి అంకితం చేసేందుకు ఈ నెల 30న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తుండడంతో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ హెలిప్యాడ్ వద్దకు చేరుకొని అక్కడి నుండి ఫోటో ఎగ్జిబిషన్, శిలాఫలకం, టన్నెల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ టన్నెల్ సుమారు 600 మీటర్ల దూరంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం వలన హెల్ప్‌యార్డు చుట్టూ ఐరన్ భారీకేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. హెల్ప్ యార్డ్ నుండి టన్నెల్ వరకు రోడ్డుకు ఇరువైపులా భారీకేడ్లను, భద్రత సిబ్బందిని నియమించేలా అన్ని చర్యలు తీసుకోవాలని డిఎస్‌పికి సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చి వెళ్లేంతవరకు పటిష్టంగా బందోబస్తుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి సంతోష్, ఇంటలిజెన్స్ డిఎస్‌పి గోపాలకృష్ణ, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్రీధర్ రెడ్డి, మ్యాక్స్ ఇన్ఫ్రా లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీహరి, రూరల్ వాటర్ సప్లై ఎస్ఇ మనోహర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ సూర్య మౌళి, బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డి, అవుకు ఎస్సై విష్ణు నారాయణ, విద్యుత్ ఏఈ పకీరయ్య పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాటసాని

అవుకు టన్నెల్ ప్రారంభోత్సవానికి ఈ నెల 30న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిశీలించారు. హెలిప్యాడ్‌కు చేరుకునే రోడ్డు మార్గం, టన్నెల్ సమీపంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, రామవరం సర్పంచి మనోహర్, రాష్ట్ర కన్వీనర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

- పూలే స్ఫూర్తితో ప్రగతి పథంలో రాష్ట్రం ముందడుగు
- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, స్ఫూర్తి, మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పద్మావతి నగర్ ఆర్చి వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు, సంస్కరణలు అసమానమైనవని కొనియాడారు. సంఘ సంస్కర్తగా అనేక విప్లవాత్మకమైన మార్పులను ఆనాడే తీసుకువచ్చిన మహనీయుడన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, ఎంతో పోరాడిన జ్యోతిరావు పూలే, వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఆదర్శవంతంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, ఏపీఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, వైసిపి కౌన్సిలర్లు మేస చంద్రశేఖర్, వాసగిరి విజయ భాస్కర్, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, నాయకులు పార్థుడు, కిరణ్, లక్ష్మీ నారాయణ, కాల్వ నాగరాజు, **మిగతా 6వ పేజీలో...**

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

విద్యుత్ ఉప కేంద్రాలకు సిఎం శంకుస్థాపన

- వర్చువల్ విధానంలో క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - గడివేముల

గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామ సమీపంలోని దాదాపు 98 కోట్ల రూపాయలతో 16 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించతలపెట్టిన 220/132/ 33 కెవి విద్యుత్ కేంద్రం, విద్యుత్ లైన్ ఏర్పాటుకు వర్చువల్ విదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి మంగళవారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన ప్రత్యక్ష ప్రసారాన్ని గడివేముల 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామన్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిఎస్ హబీబుల్లా, ఆర్డీవో శ్రీనివాసులు హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ, గృహలకు, పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, మండల అధ్యక్షురాలు నాగమద్దమ్మ, ఎస్ఈ ఉమాపతి, ట్రాన్స్కో ఈఈ మధుసూదన్, సివిల్ ఈఈ శ్రీనివాసరావు, డిప్యూటీ ఈఈ కృష్ణ, ఏడిఈ సతీష్, ఏఈలు శరత్, మదన్, ఏఈ ఖలీల్ పాషా, మండల కన్వీనర్ శివరాం రెడ్డి, నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శిరూప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి మాలిక్ బాషా, నాయకులు, శివానందరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి, పుల్లయ్య, వెంకట కృష్ణారెడ్డి, రఘు మాధవరెడ్డి, కాలు నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో దాదాపు రూ.138.59 కోట్లతో నిర్మించతలపెట్టిన 220 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో క్యాంప్ కార్యాలయం నుంచి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, ట్రాన్స్‌కో ప్రాజెక్ట్స్ ఎస్ఇ రామకృష్ణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఆళ్లగడ్డలో ఏర్పాటు చేసిన సభలో ఇచ్చిన హామీ మేరకు 220 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని శంకుస్థాపన చేశారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు శంకరమ్మ భాయి, ఎంపీపీ వీరభద్రుడు, జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, ఎంపిటిసి వెంకటరాముడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, ఆపరేషన్స్ ఈఈ రమణారెడ్డి, డిఇలు రవికాంత్ చౌదరి, గోపినాథ్, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఏఈలు షాజహాన్, అఖిల్, వైసిపి నాయకులు సర్పంచ్ గోవిందయ్య, రామగురివిరెడ్డి, రహమాన్, చాంద్‌బాష, లక్ష్మానాయక్, దస్తగిరి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

గడివేముల : శంకుస్థాపనలో పాల్గొన్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

చాగలమర్రిలో పాల్గొన్న జెసి, ప్రజాప్రతినిధులు

మాట్లాడుతున్న ఆత్మకూరు సిడిపిఓ లీలావతి

అంగన్వాడీ కేంద్రాలకు నాడు-నేడు పనులు మంజూరు : సిడిపిఒ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 112 అంగన్వాడీ కేంద్రాలకు నాడు-నేడు కింద పనులు మంజూరయ్యాయని సిడిపిఓ లీలావతి అన్నారు. మంగళవారం స్థానిక తెరిసా జూనియర్ కళాశాలలో 112 అంగన్వాడీ కేంద్రాలకు చెందిన వర్కర్లు, మండల ఇంజనీర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, మరమ్మతులకు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. మదర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ పనులను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సర్వశిక్ష అభియాన్ అధికారిని లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని పలుకూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు విధులకు ఆటంకం కలిగించి, బెదిరింపులకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ పలుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు విధుల నిమిత్తం గ్రామంలోని కొత్తపేటలో మంచినీటి పైపులైను పనులు జెసిబి సహాయంతో చేయిస్తుండగా గగ్గెర వెంకటరమణ, గగ్గెర అరుణ్ కుమార్‌లు పనులు జరగకుండా, మరొకసారి ఇక్కడ పనులు చేపడితే అంతు చూస్తామని బెదిరించారని కార్యదర్శి ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు గగ్గెర వెంకటరమణ, గగ్గెర అరుణ్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అందుబాటులో హాల్‌టికెట్లు : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : 2023-24 విద్యా సంవత్సరం జాతీయ ఉపకార వేతన పరీక్ష సంబంధించి హాల్ టికెట్లు అందుబాటులో ఉంచినట్లు జిల్లా విద్యాధికారి కె. సుధాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపకార వేతన పరీక్ష డిసెంబర్ 3న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థుల హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయపు వెబ్సైట్ www.bse.ap.gov.inలో స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు పాఠశాల యూ డైస్ కోడ్‌తో లాగిన్ అయి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసి విద్యార్థులకు అందజేయాలని తెలిపారు.

అభివృద్ధి వైసిపి ప్రభుత్వానికే సాధ్యం : మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేయడం వైసిపి జగనన్న ప్రభుత్వానికే సాధ్యమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రహిమాన్‌పురం నుండి నాగమల్ల కుంట వరకు ఐదు కిలోమీటర్లు రూ.3.56 కోట్లతో నిర్మించిన నూతన రహదారిని మంత్రి బుగ్గన ప్రారంభించారు. అనంతరం మంత్రి రహిమాన్‌పురం నుండి నాగమల్లకుంట వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. నాగమల్ల కుంట గ్రామంలో కొత్తగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 ఎన్నికలలో మొట్టమొదటిసారిగా తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఏ పని కూడా చేయకపోయినా మళ్లీ 2019లో రెండవసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా చేసిన ఘనత మీ అందరిదేనిని, అందుకు మీ అందరి రుణం తీర్చుకోవడం, మీకు సేవ చేయడం నా కనీస బాధ్యత అన్నారు. డోన్ నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలంటే మరొక్కసారి వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టేవిధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ సీతా రామచంద్రుడు, నాగమల్లకుంట సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, రంగాపురం సర్పంచి గుమ్మగాళ్ల రాజు, ఎంబాయ్ సర్పంచి యుగంధర్ రెడ్డి, సీతారాంపురం సర్పంచి చిట్టే వేణుగోపాల్ రెడ్డి, గోరుమానుకొండ సర్పంచి కోడే వెంకటేశ్వర్లు, జగన్మోహన్ రెడ్డి, బీరేని నాగేశ్వర్ రెడ్డి, పిఎ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, కోట్ల మధు, ఎద్దులన్న, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

పశుపోషకులకు కార్డులు పంపిణీ చేస్తున్న పశు వైద్యుడు

పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో పశువులు కలిగిన యజమానులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను లైవ్‌స్టాక్ అధికారి రాముడు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పశు పోషకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఎన్నో ప్రయోజనాలు కలిగిన ఈ కార్డు పశుపో షకులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.

వైసిపితోనే అభివృద్ధి, సంక్షేమం : ఎంపిపి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వైసిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని యస్.లింగందిన్నె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే గంగుల నాని సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామన్నారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు తరతరాలకు మంచి జరుగుతుందని తెలిపారు. అనంతరం సచివాలయ పరిధిలోని మొత్తం లబ్ధిదారులు పొందిన ఆర్థిక లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసినటువంటి డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్, నాయకులు గంగుల రామిరెడ్డి, గూబగుండం వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, యాదవాడ సర్పంచ్ నరసింహ రెడ్డి, మండల ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జెసిఎస్ మండల కన్వీనర్ రామకృష్ణ, ఎంపిటీసీ హేమలత, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ రెడ్డి , నరసయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండ్లెం పాత రస్తాను కబ్జా చేసి అమ్ముకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. నందికొట్కూరు నుండి మండ్లెం గ్రామానికి వెళ్లే పాత రస్తాను రియల్ ఎస్టేట్ వారు కబ్జా చేసి అమ్ముకున్న ప్లాట్లను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు, నాయకులు పి.పకీర్ సాహెబ్, టి.గోపాలకృష్ణ, ఆంజనేయులు, నాగన్నలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు శాంతి టాకీస్ దగ్గర నుండి మండ్లెం గ్రామం వరకు ఎద్దుల బండి రస్తా పూర్వం నుండి ఉందని, నేడు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రస్తా స్థలాన్ని కబ్జా చేసి అమ్ముకున్నారని, ఫలితంగా వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు బండి రస్తా లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. నందికొట్కూరు టౌన్‌లో నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు, రస్తా పరంబోకు భూములను కబ్జా చేసి సొమ్ము చేసుకుంటున్నారని, వాటిపై రెవెన్యూ అధికారులు విచారణ చేసి చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ప్లాట్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన

- రాబోయేది టిడిపి ప్రభుత్వమే : మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తున్నదని, ప్రజలు అంతా గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్తారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మండలంలోని పడకండ్ల ఎస్సీ కాలనీలో టిడిపి నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలకు చెందిన బిజెపి, వైసిపిని వీడి టిడిపిలో చేరారు. చిన్న స్వామి, హరి, నడిపి పెద్దన్న, ఓబులేసు, సుబ్బరాయుడు ఓబులపతితో పాటు మరికొందరు టిడిపిలో చేరారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని, అందుకే తాము ఎక్కడికి పోయినా ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. ఆళ్లగడ్డ తాలూకా రాజకీయాల్లో భూమా దంపతులు అంటేనే కార్యకర్తలను కాపాడుతారని, ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటారని అన్నారు. ప్రస్తుతం తాలూకాలో వైసిపి నాయకుల రాజకీయాలు సిగ్గుతో తలవంచుకొనేలా ఉన్నాయన్నారు. ప్రతి విషయంలోను డబ్బులు తీసుకొని పంచాయితీలు చేస్తున్నారని ఆరోపించారు. మా కుటుంబ సభ్యులతో కలిసి అందరూ కుమ్మక్కై మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారని, ఎన్ని జన్మలెత్తినా వారు భయపెట్టలేరన్నారు. గతంలో టిడిపిని వీడిన వారు ప్రస్తుతం తమ దగ్గరకు వస్తున్నారని, వారి రాకను స్వాగతిస్తున్నామన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు. అధికారంలోకి వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు భార్గవ్ రామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, నాయకులు ఇటిక్యాల శేఖర్ రెడ్డి, కందుకూరు మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బాల పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

భూమా అఖిలప్రియ సమక్షంలో టిడిపిలో చేరిన దృశ్యం

ఒంటిపై పెట్రోల్ పోసుకునేందుకు యత్నిస్తున్న మహిళా కార్యకర్త

అసంతృప్తిలో భూమా అనుచరులు

- బూత్ క్లస్టర్ ఇంచార్జీల పదవులకు రాజీనామా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల అసెంబ్లీ సీటును ఎన్ఎండి ఫరూక్‌కు కేటాయించడంతో భూమా అనుచరులు అసంతృప్తికి లోనయ్యారు. ఇన్నేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన భూమా బ్రహ్మానంద రెడ్డికి సీటు కేటాయించకుండా ఎన్ఎండి ఫరూక్‌కు సీటు ఎలా ఇస్తారని అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. అధిష్టానం వైఖరిని నిరసిస్తూ మంగళవారం భూమ అనుచరులంతా బూతు స్థాయి క్లస్టర్ ఇంచార్జ్ పదవులకు రాజీనామా చేశారు. ఓ మహిళ ఏకంగా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడానికి ప్రయత్నించగా కార్యకర్తలు అడ్డుకున్నారు.

ఆర్‌జిఎం అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి - పాణ్యం : మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం (డేటా సైన్స్) అధ్యాపకుడు ఎస్ కరిముల్లా బాషాకు గుంటూరులోని కేఎల్ యూనివర్సిటీ డాక్టరేటు ప్రదానం చేసినట్టు కళాశాల ఎండి ఎం శివరాం తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదాలను, ట్రాఫిక్ జామ్, రహదారి రద్దీలను తగ్గించాలన్న అంశంపై చేసిన పరిశోధనకు కరిముల్లాకు గుంటూరు కేఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథివర్మ, చాన్సులర్ కోనేరు సత్యనారాయణ, సినీ నటులు మురళీమోహన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు కరిముల్లా బాషాను కళాశాల చైర్మన్ ఎం శాంతి రాముడు, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డైరెక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ సోఫియా ప్రియదర్శిని, డాక్టర్ మల్లికార్జున రావు, భాస్కరరావు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో శిల్పా సేవాసమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ద్వారా నేటికి 8 వేల మంది పేదింటి మహిళలు టైలరింగ్, మగ్గం వర్క్‌లో శిక్షణ పొంది ఆర్థికంగా భలోపేతమవుతున్నారని, వారి కుటుంబానికి ఆసరాగా నిలబడుతున్నారని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్మన్ నాగిని రవి సింగా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీఓ కాలనీ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిల్పా సేవాసమితి ద్వారా ఏర్పాటు చేసిన శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో టైలరింగ్, మగ్గం వర్క్స్ నందు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, టైలరింగ్ శిక్షకురాలు మున్ని, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తున్న నాగిని రవిసింగా రెడ్డి

వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం : మాజీ ఎమ్మెల్యే

బండి ఆత్మకూరు : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని మరిచిందన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, రైతులకు సాగునీరు సరిగా అందించడం లేదని తెలిపారు.పంచాయతీ నిధులను పక్కదోవ పట్టించిందన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లను పూర్తిగా రద్దు చేసి పేదలకు అన్యాయం చేసిందన్నారు. టిడిపి హయాంలో గ్రామాల్లో వేసిన రోడ్లు, విద్యుత్ దీపాలు మాత్రమే అభివృద్ధిగా చెబుతున్నారని అన్నారు. భూ సర్వే పేరిట రైతుల మధ్య కలహాలకు తెర తీసినట్లు అయిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డి సిద్దయ్య, గోవిందరెడ్డి, బాలన్నిరెడ్డి, జనసేన మండల కార్యదర్శి సురేష్, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, కంచర్ల మనోహర్ రెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు, తెలుగు యువత అధ్యక్షుడు మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి** : రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న రాక్షస పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు.మండలంలోని చింతలచెరువు గ్రామంలో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు, నారాయణ రెడ్డి సర్పంచి మాధవి, టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు, చిన్నకేశాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బాలగురప్ప, కొలిమి షరీఫ్, హనీఫ్, సంజీవ రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, కొండయ్య, లక్ష్మినారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, నాగేంద్ర, గోపాల్, శేఖర్‌రెడ్డి, పాలషరీఫ్, చిన్నపురెడ్డి, బషీర్ తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి, ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని టిడిపి మండల ఎస్సీ సెల్ నాయకుడు పగడం శేఖర్ అన్నారు. పగిడ్యాలలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాండు, విజయుడు, రంగస్వామి, రమేష్, ప్రేమ రాజు, రాజేష్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగమని పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం పేర్కొన్నారు. పట్టణంలోని 96వ బూత్‌లో శివరామ టాకీస్ ఎదురుగా ఉన్న రిజిస్టర్ ఆఫీస్ ఏరియాలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిసూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు పుల్లారెడ్డి, వెల్డింగ్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** రాష్ట్రంలో ఎక్కడ కూడా మద్యం లేకుండా చేస్తానని చెప్పి అందలం ఎక్కి ఇప్పుడు ఇంటింటికి మద్యం, సారాయి బుడ్డి సరఫరా చేస్తూ ప్రజలను వంచించిన అసమర్థ, సైకో ప్రభుత్వం వైసిపి అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కోవెలకుంట్ల మండలం ఆర్. లింగందిన్నె గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లెలో అసమర్థ ఎమ్మెల్యే కాటసాని కారణంగా నాటుసారా ఎక్కువైపోయిందని ఆరోపించారు. అక్కడ అమ్మవడి పథకం, ఇక్కడ నాన్న బుడ్డి పథకం కింద విచ్చలవిడిగా మందు, సారా అమ్మిస్తూ పదిరెట్లు ఎక్కువ గుంజుకుంటున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. గ్రామంలో 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 159 లక్షలతో అభివృద్ధి చేసినట్టు లెక్కలతో సహా గ్రామ ప్రజలకు వివరించారు. ఇంకా రూ. 86 లక్షల రుణమాఫీ, రూ. 5.5 లక్షల పొదుపు రుణమాఫీ చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగలమర్రి : ష్యూరిటీ బాండ్లను అందిస్తున్న మాజీ మంత్రి

కోవెలకుంట్ల : ష్యూరిటీ బాండ్లను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే

'ఆడుదాం-ఆంధ్రా'ను విజయవంతం చేయండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం : ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో మధుసూదన రెడ్డి, తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమం నిర్వహణపై కస్తూరిబా, మోడల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సచివాలయ, ఎంఆర్సి, సిబ్బందితో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్, బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో 15 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే పోటీలలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఒక్కో క్రీడాకారుడు రెండు పోటీలలో మాత్రమే పాల్గొనాలన్నారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ఈనెల 27 నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు ఆయా సచివాలయాల పరిధిలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో 100 మంది క్రీడాకారులు తక్కువ కాకుండా రిజిస్ట్రేషన్లు జరగాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ, కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, రుద్రవరం సచివాలయ కార్యదర్శి చెన్నయ్య, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీవో మేరీ తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రతి సచి వాలయం నుండి కనీసం 200 మంది వరకు క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు, వాలంటరీలకు సూచించారు. ప్రస్తుతం కొత్తపల్లి మండలంలో 77 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. **నందికొట్కూరు టౌన్ :** ఆడుదాం-ఆంధ్రను సద్వినియోగం చేసుకోవాలని నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిగా రాష్ట్రవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు డిసెంబర్ 15 నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

నంది బాలోత్సవాలను జయప్రదం చేయాలి

- ఆహ్వాన సంఘం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : డిసెంబర్ 28, 29వ తేదీల్లో జరిగే నంది బాలోత్సవాలను విజయవంతం చేయాలని నంది బాలోత్సవాల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నగేష్, గౌరవ సలహాదారు బి. శంకరయ్య, నంది విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ రామరాజు, డాక్టర్ నాగరాజు, గురుస్వామిలు కోరారు. సోమవారం రాత్రి నంది బాలోత్సవం ఆహ్వాన సంఘం బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి ఏటా బాలోత్సవాలు నిర్వహిస్తున్నటఉల చెప్పారు. డిసెంబర్ 28, 29 తేదీలలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ బాలోత్సవాల్లో జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

సింగరాజుపల్లెలో నాటు కోళ్లు చోరీ

ప్రజాశక్తి - కొత్తపల్లి : దొంగలు సామాన్యంగా ఇళ్లల్లో చొరబడి బంగారు నగలు, నగదు, విలువైన సామాన్లు ఎత్తుకెళ్తారు. కానీ మంగళవారం మండలంలోని సింగరాజు పల్లె గ్రామంలో వ్యవసాయ కల్లంలో ఉన్న నాటుకోళ్లను దొంగలు దొంగలించారు. వివరాలు.. గ్రామానికి చెందిన రైతు పరమేశ్వర రెడ్డి కల్లంలో నాటుకోళ్లను పెంచుతున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఎపి 21 ఎల్ 8170 మోటారు బైకుపై వచ్చి మేతమేస్తున్న కోళ్లపై వల వేసి వాటిని ఎత్తుకెళ్లారు. దొంగతనానికి పాల్పడిన వారివెంట వెంబడించినా ఫలితం లేకపోయిందని బాధిత రైతు వాపోయాడు. బండి నెంబర్ను సెల్ఫోన్లో ఫోటో తీసీ స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. హెడ్ కానిస్టేబుల్ ఓబులేసును వివరణ కోరగా నాటుకోళ్లు దొంగలించిన మాట వాస్తవమేనని, బండి నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.

ఘనంగా వేల్పుల ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పాములపాడు

కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ 54వ పుట్టినరోజు వేడుకలను పాములపాడు మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వెలుగోడు సర్పంచ్ వేల్పుల జైపాల్, బీసీ సంఘం నాయకులు బత్తుల సంజీవ రాయుడు, గట్టు శంకర్ గౌడ్, నాయకులు మహానంది రెడ్డి, ఎల్లాగౌడ్, శంకర్ గౌడ్ కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వేల్పుల ఆనంద్ కస్టమ్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూనే నందికొట్కూరు ప్రాంత యువతకు, ప్రజానీకానికి వివిధ రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో ఆలయ నిర్మాణాలకు సైతం ఆర్థిక సహాయం అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు గ్రంథాలయం ఏర్పాటు, పేద కుటుంబాలకు ఆర్థిక సహకారం, పండగల సందర్భంలో ఉత్సవాలకు ఆర్థిక సహాయం తదితర రకాల సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వ్యక్తి మున్ముందు మరిన్ని సేవలు అందించే అవకాశం ఆయనకు దక్కాలని కోరారు. ఎంతో మంచి హృదయం కలిగిన ఆనంద్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, రవి, నాగేంద్ర, వినోద్ కుమార్, ప్రవీణ్, శివుడు, అంకన్న, రాజు, సుధాకర్, అభిమానులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనాథాశ్రమంలో అన్నదానం చేస్తున్న నాయకులు

కుట్టు శిక్షణ కేంద్రం పనులను పరిశీలిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సిఈఓ శ్రీనివాసులు

మహిళలందరికీ స్వయం ఉపాధి

- స్కిల్ డెవలప్మెంట్ సిఇఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి - ప్యాపిలి

స్కిల్ డెవలప్మెంట్ కింద మహిళలను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని స్కిల్ డెవలప్మెంట్ సీఈఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక వైసీపీ నాయకులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, సొసైటీ చైర్మన్ బోరెడ్డి రాము, స్థానిక ఉపసర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, పోదొడ్డి కృష్ణమూర్తి, భాస్కర్ రెడ్డి, రాజమురళితో కలిసి ఆయన కుట్టు శిక్షణ కేంద్రం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి చొరవతో మొదటగా 30 మందితో ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలంలో కావాల్సిన స్టేషనరీ మెటీరియల్సు ఉచితంగా అందిస్తామన్నారు. శిక్షణలో నైపుణ్యం సాధించిన మహిళలకు సర్టిఫికెట్లు జారీ చేస్తానన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎంపిపి

ప్రజాశక్తి - మహానంది

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమం సర్పంచి కళ్లే శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సచివాలయం పరిధిలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పట్టిక బోర్డును మండల నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ నాగభూపాల్ రెడ్డి, జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్, వైసిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, ఏపీవో మనోహర్, ఎంపిటీసీ స్వరూప, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** ప్రజా సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని జెడ్పిటీసి సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డిలు అన్నారు. కొత్తపల్లిలోని సచివాలయం వద్ద సర్పంచు లక్ష్మీదేవి, ఎంపీడీఓ మేరీల అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ), వైసిపి మండల కో ఆర్డీనేటర్ కె. సుధాకర్ రెడ్డి, కోఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, జేపీఎస్ మండల కన్వీనర్ పి నాగలక్ష్మీరెడ్డి, జగనన్న ఇళ్ల స్థలాల మండల కో-ఆర్డినేటర్ పరశురాముడు, ఉపసర్పంచు ఏసురత్నం. శివపురం ఎంపిటీసీ పెరుమాళ్ల శివన్న, ఎర్రమఠం సర్పంచు బాల ఎల్లయ్య, నాగంపల్లి సొసైటీ మెంబర్ అచ్చిరెడ్డి, మాజీ ఎంపిటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మహబూబ్ బాషా, నాయకులు పాల్గొన్నారు. **నందికొట్కూర్ టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని 4వ సచివాలయం గాంధీ నగర్ పరిధిలోని 4, 5 వార్డులల్లో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు బోయ జయమ్మ, షేక్ రేష్మ, అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్, మున్సిపల్ కమిషనర్ కిషోర్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ అబూబకర్ పాల్గొన్నారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు హమీద్, లాలు, వైఎస్ఆర్సీపీ జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, నాయకులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** పేదల అభివృద్ధి వైసిపి ప్రభుత్వం తోనే సాధ్యమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డి.చిన్న సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జి.లింగాపురం గ్రామంలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జి.లింగాపురం సచివాలయ పరిధిలో రూ. 32.96 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, మీసాల సుబ్బారెడ్డి, బారెడ్డి ధరణి రెడ్డి, నరసింహారెడ్డి, ఎంపిటిసి అర్జున్, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** సంక్షేమ పథకాలను వివరించేందుకే పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు రవి యాదవ్ తెలిపారు. నందికొట్కూరు మండలం శాతన కోట గ్రామ సచివాలయంలో సర్పంచ్ జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఎపి నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జెండాను ఎగరవేశారు. ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి, రవి, ఉపసర్పంచ్ చాకలి లింగస్వామి, జెసిఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మొల్ల షరీఫ్, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, దానమయ్య, నాయకులు పాల్గొన్నారు.

మహానంది : పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తపల్లి : వైసిపి జెండాను ఎగురవేస్తున్న నాయకులు

బండి ఆత్మకూరు : మాట్లాడుతున్న ఎంపిపి చిన్న సంజీవ రెడ్డి

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NANDYAL
O.S.361/2020

Desu Siva Shankara Reddy. ...Plaintiff
Vs
Marthala Ravindra Reddy. ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

Marthala Ravindra Reddy,
S/o. Chinna Venkata Reddy,
Door No.25-695-15,
Flat bearing No.201 in second floor,
Sai Residency Apartment,
Sreenivasa Nagar, Nandyal,
Kurnool District

Take notice that the plaintiff has filed the above suit you for recovery of amount of Rs.11,42,965/- due under two promissory notes, and the said case posted on 06-12-2023 for making your appearance. In case of detault in appearing on 06-12-2023 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ : 06-12-2023

ఇట్లు

M.Siva Sankara Reddy
K.Gouri Shankar
Advocates,
Nandyal

NOTICE OF SUMMONS TO S. SHABUDDIN
IN THE COURT OF THE HON'BLE V A.M.M. AT MANORANJAN COMPLEX, NEAR GANDI BHAVAN, HYDERABAD

C.C.NI. NO. 7614 OF 2022

BETWEEN:
Smt. P. SUBHASHINIREDDY ... Complainant
AND
Mr. S. SHAHBUDDIN,
Occ: Urdu Teacher. ...Accused.

WHEREAS a Cheque Bounce case U/S 138 NI Act has been filed by the Complainant against the Accused and as the same is pending for service of summons for the reasons the summons could not be served with the reason the person was absconding in his address to avoid service summons as per the postal comments. AND WHEREAS the counsel for the Complainant requested the honorable court for substitution of summons through paper publication and as the court was pleased to direct to issue the same, this public notice is given now in compliance of that order. Hence You, Mr. S. SHAHBUDDIN, please take this notice in C.C.NI. No. 7614 Of 2022 that this case is posted for your appearance before this hon'ble V AMM, Manoranjan Complex, on **07-12-2023** and you are hereby required to appear before the court at 1**0-30** AM on that day. Also note that if you fail to appear on that day, you will be set ex-parte and the case will be heard and decided as per the evidence produced by the petitioner. This notice of SUMMONS is accordingly given seeking your compliance.

N. RAJA SEKHARAM,
ADVOCATE,
Hyderabad
9440401658, rajaonein@gmail.com

జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

5వ పేజీ తరువాయి... రామచంద్రుడు, కత్తి శంకర్, కారు రవి కుమార్, మునయ్య, శ్రీరాములు, రహంతుల్లా, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో... మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలతో ముందుకు వెళతామని టిడిపి నంద్యాల ఇంచార్జి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక పద్మావతి నగర్ ఆర్చి వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, కౌన్సిలర్ దూదేకుల జైనబి, సీనియర్ న్యాయవాది తులిసిరెడ్డి, మాజీ మహానంది దేవస్థానం ఛైర్మన్ కంచర్ల సురేష్ రెడ్డి, మనోహర్ చౌదరీ, జిల్లా మహిళ అధ్యక్షురాలు గౌరీ యాదవ్, 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు, గోవింద నాయుడు, సుధాకర్, సొహైల్, మహేష్, మాబాష, ప్రసాద్, హిమాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు సగినేల వెంకట రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ ఇనాయతుల్లా, నాయకులు తమ్మడపల్లి విక్టర్, విశ్రాంత పోలీసు అధికారి పెరుమాళ్ళ జాన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చందమాల బాలస్వామి, తిమ్మాపురం నాగన్న, ముజీబ్, ఇదయతుల్లా, ప్రవీణ్, భాస్కర్, శంకరయ్య, భాస్కర్ రెడ్డి, బూషి గౌడ్, వలి బాషా తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్‌లు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి, ప్రకాష్ రావు, మిట్టకందాల మహాబత్తుల, రైతు భరోసా చైర్మన్ బైరాపురం మాభాష, పోస్టల్ రాముడు, పాణ్యం పార్వతి, బోయ పార్వతి, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు రామకృష్ణ రఘురాం యాదవ్, వెంకటేశ్వర గౌడ్, శీలం శేషు, వైసిపి నాయకులు శాలి పైల్వాన్, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచు గిరిజన గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి గిరిజన మహిళలు నివాళులర్పించారు. సిపిఐఎంఎల్ ప్రజాపంథ నాయకులు ఆశీర్వాదం మాట్లాడారు. కొమరం ఆదివాసి భీం చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కే.వెంకటేశ్వర్లు, కర్ణ, గంగయ్య, ఐఎఫ్టియు నాయకులు వై. శ్రీను, మల్లికార్జున, బెనహర్, వెంకటేశ్వర్లు, బాబు, సమద్, నాగూర్ వలి, షేక్షావలి పాల్గొన్నారు. **పాములపాడు :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంపీడీవో గోపికృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగన్న, బీసీ సంఘం నాయకులు బత్తుల సంజీవ రాయుడు, ఆర్ఎస్ఆర్ గోపాల్, గట్టు శంకర్ గౌడ్, బిఎస్పీ నాయకులు స్వాములు, మాల మహానాడు నాయకులు అంకన్న, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, పశువైద్యాధికారి అనిల్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. బిసి సంఘం నాయకులు చౌడయ్య, ఎల్లయ్య, శంకర్ గౌడ్, ఎల్లాగౌడ్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రిలో దూదేకుల నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. దూదేకుల నూర్ భాషా మండల అధ్యక్షుడు పి లాలయ్య, ప్రధాన కార్యదర్శి డి బ్రహ్మయ్య, కోశాధికారి నాగశేషు, ఉపాధ్యక్షుడు సుద్దపల్లె దస్తగిరి, ఉప కార్యదర్శి ఇమాములు, కమిటీ సభ్యులు పీరయ్య, దస్తగిరి పాల్గొన్నారు. **నందికొట్కూరు:** పట్టణంలోని జ్యోతిరావులే విగ్రహానికి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నివాళులర్పించారు. కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, ముత్తు జావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, మద్దిలేటి, కళాకర్, రఫీ, సత్తార్, శేఖర్, బాబుల్, గోపాల్ పాల్గొన్నారు. **వెలుగోడు :** వెలుగోడు పట్టణంలో అవాజ్ కమిటీ మహమ్మద్ రఫీ, ఎస్‌డిపిఐ ప్రెసిడెంట్ హుస్సేన్ బాష, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియెల్ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షుడు నాగశేషులు, ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగశేషులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాందాస్, ఎస్‌డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ కమిటీ మెంబర్ ఆరిఫ్ హుస్సేన్, సద్దాం, రహిమాన్, రఫీ, మహబూబ్ బాష, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో నివాళ్లులర్పిస్తున్న టిడిపి నేతలు ఎన్ఎండి ఫరూక్

ఆత్మకూరులో నివాళ్లులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు ఎంఎ.రషీద్ తదితరులు

నందికొట్కూరులో నివాళ్లులర్పిస్తున్న ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్

వెలుగోడులో నివాళ్లులర్పిస్తున్న నాయకులు